

సునీత సేఫ్‌గా వచ్చేనా? 2లో

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు 2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 14-03-2025 | సంపుటి : 15 | సంచిక : 231 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



దాసోజు శ్రవణ్ (బీఆర్ఎస్) | అద్దంకి దయాకర్ (కాంగ్రెస్) | విజయశాంతి (కాంగ్రెస్) | శంకర్‌నాయక్ (కాంగ్రెస్) | సత్యం (సీపీఐ)

# పోటీ లేకుండానే!

- 5 ఎమ్మెల్సీ స్థానాలు ఏకగ్రీవం
- ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన
- ఎమ్మెల్సీలకు ధృవీకరణ పత్రాలు జారీ
- ఏపీలోనూ ఎమ్మెల్సీలు ఏకగ్రీవమే..

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణలో జరగనున్న 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల స్థానాలఏకగ్రీవం అయ్యాయి. ఈ మేరకు ఎన్నికల అధికారులు అధికారిక ప్రకటన జారీ చేశా-రు. ఏకగ్రీవం అయిన ఎమ్మెల్సీలకు ధృవీకరణ పత్రాలు జారీ చేశారు. తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా విజయశాంతి, దాసోజు శ్రవణ్, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, సత్యం నామినేషన్లు దాఖలు చేశారు. వీరితో పాటు మరో ఆరుగురు నామినేషన్లు దాఖలు చేయగా నామినేషన్లు సరిగా దాఖలు చేయని కారణంగా అవి తిరస్కరించబడ్డాయి. దీంతో ఈ ఐదుగురు ఏకగ్రీవం అయ్యారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా కాంగ్రెస్ కు 4 స్థానాలు రాగా.. వాటిలో ఒకటి పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయించింది. ఫలితంగా కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ లు.. సీపీఐ నుంచి సత్యం నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ కు ఒక స్థానం రాగా.. ఆ పార్టీ నుంచి దాసోజు శ్రావణ నామినేషన్ దాఖలు చేశారు. కాగా వీరంతా ఏకగ్రీవం అయినట్టు ఈసీ ప్రకటించింది.

**ఏపీలోనూ ఏకగ్రీవమే..**


ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు ఐదుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధికార పార్టీలో ఉన్న కూటమి పార్టీలకు చెందిన ఐదుగురు ఎన్నికయ్యారు. టీడీపీ తరుపున కావలి గ్రీష్మ, తిరుమల నాయుడు, బీద రవిచంద్ర, బీజేపీ నుంచి సోము వీర్రాజు , జనసేన పార్టీ నుంచి కొణిదెల నాగబాబు ఎన్నికయ్యారు. వైసిపికి 11 మంది మాత్రమే సభ్యులు ఉండడంతో

మిగతా 2వ పేజీలో...




# లబోదిబో!

- అసెంబ్లీలో చెలరేగిన అధికార, విపక్షాల మాటల దుమారం
- సభ మీ సొంతం కాదని స్పీకర్‌ను ఉద్దేశించిన వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మాటలపై అధికార పక్షం నిరసనలు
- స్పీకర్ పట్ల అనుచిత వైఖరి అంటూ కాంగ్రెస్ సభ్యుల మండిపాటు
- చివరకు జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు, ఈ సెషన్ మొత్తం సభకు దూరం
- ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ చేశారని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజం
- అంబేద్కర్ విగ్రహం ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి బైఠాయింపు
- సస్పెన్షన్ ఏకపక్ష నిర్ణయమని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం
- దళిత స్పీకర్‌ను అవమానించారని మంత్రి సీతక్క అసహనం





## ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొన్నం

**ఈ సస్పెన్షన్ ఓ లెక్క కానేకాదు: జగదీశ్ రెడ్డి**

ఉమ్మడి రాష్ట్రం నుంచి ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొని వచ్చామని.. ఈ సస్పెన్షన్ తనను ఏమాత్రం భయపెట్టలేదని సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్

మిగతా 2వ పేజీలో...



**హైదరాబాద్- నీలగిరివార్త ప్రతినిధి :** తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాటలు వాగ్వాదానికి దారి తీశాయి. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. తొలుత జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ సభ అందరిదీ.. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరపున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు' అని వ్యాఖ్యానించారు. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడారని స్పీకర్ ఆక్షేపించారు. జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. స్పీకర్‌ను దూషించేలా ఆయన మాట్లాడారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జగదీశ్‌రెడ్డి మాట్లాడిన ప్రతి పదాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన అహంకారంతో మాట్లాడకుండా క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సభను 15 నిముషాలు వాయిదా వేశారు. అంతకుముందు మంత్రి కోమటి రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మధ్య కాసేపు మాటల తూటాలు పేలాయి. పదేళ్లలో ఏమీ చేయలేని బిఆర్ఎస్..ఇవాళ కాంగ్రెస్‌ను తప్పుపడుతోందని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. రుణమాఫీ, రైతుభరోసాపై ప్రభుత్వం విమర్శలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కామెంట్స్ కు మంత్రి కోమటి రెడ్డి కౌంటర్ ఇచ్చారు. రైతు భరోసా ఎప్పుడిచ్చారు,రుణమాఫీ ఎక్కడ చేశారు. ఆడపిల్లలకు స్కూటీ ఇచ్చారు. గవర్నర్ 36 నిమిషాల ప్రసంగంలో 360 అబద్దాలు చెప్పారు. ప్రతిపక్షాలు మాట్లాడుతుంటే అధికార పార్టీ నేతలు రన్నింగ్ కామెంట్రీ చేయడం మానుకోవాలని జగదీష్ రెడ్డి సూచించారు.

**దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణం : మంత్రి సీతక్క**

జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రులు పేర్కొన్నారు. ఏకవచనంతో స్పీకర్‌పై

మిగతా 2వ పేజీలో...



## ఉద్దేశపూర్వకంగానే సస్పెండ్ : కేటీఆర్

జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడక పోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్

మిగతా 2వ పేజీలో...

# కేసీఆర్‌ను ప్రజలు గమనిస్తున్నారు!

- గవర్నర్ ప్రసంగానికి కాదు.. చర్చకు రావాలి
- సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- హామీలు నిలబెట్టుకుంటున్నాం
- అందుకే ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ పదవులు
- గాంధీ కుటుంబంతో మంచి అనుబంధాలే
- ఎవరి కోసమో నిరూపించుకోవాల్సిన పని లేదు
- అధిష్టానం పొమ్మంటేనే డీలిమిటేషన్ మీటింగ్‌కు హాజరు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ - నీలగిరివార్త :** మాజీ సీఎం కేసీఆర్ చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే ఏం లాభమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఒకవేళ చర్చకు వస్తే వారే చేసిన తప్పులేంటే వివరించే అవకాశం ఉంటుందని.. తద్వారా ప్రజలకు తెలుస్తుందని ఆయన అభిప్రా-యపడ్డారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ. 2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడించారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్‌లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేద న్నారు. తానెవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్య మంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతి పక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు.

**హామీలు నెరవేరుస్తున్నాం..**

మేము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలతోపాటు పార్టీలో కీలకంగా పనిచేసిన వారికి ఇచ్చిన మాటను నిబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకేసారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చానన్నారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామన్నారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు. కేంద్ర కేబినెట్‌లో

మిగతా 2వ పేజీలో...



## పార్టీ ఆదేశిస్తే వెళ్తా..

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఏసి సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి

మిగతా 2వ పేజీలో...



## అప్పులున్నా అభివృద్ధి ఆగడం లేదు

- సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- బిజెఎల్‌పి నేత ఏలేటి వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ శాసన సభలో బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. ప్రభుత్వ విధానాలపై బీజేపీ నిరాధార ఆరోపణలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 'మేము ఏ పథకాన్ని నిలిపివేయలేదని స్పష్టంగా చెప్పగలము. ప్రభుత్వం కొత్త ఉద్యోగ నియామకాలకు ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు విద్యాబోధన సక్రమంగా అందించాలని సూచిస్తున్నాం' అని చెప్పారు. నిజానికి అప్పులు ఉన్నాయనే విషయం మాకు తెలుసు. అయితే, ఆర్థిక వ్యవస్థీకరణ చేస్తున్నాం. తెలంగాణ

మిగతా 2వ పేజీలో...


# తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

- ఒబామా లాంటి ప్రముఖుల హాజరు
- 60దేశాల ప్రతినిధులకు ఆహ్వానం
- కేంద్రాన్ని అనుమతి కోరాం: రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ - నీలగిరివార్త :** తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని చెప్పారు. భారత్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని.. ఆ విషయంపైనే విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలుస్తున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'మిస్ వరల్డ్' పోటీలు జరగనున్నాయని.. నెల రోజుల పాటు దీనికి సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. దీనికోసం రెండు రోజుల్లో అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పా-రు .విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు ఢిల్లీ చేరుకున్న సందర్భంగా సీఎం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తానెవరో తెలియ కుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్‌లోనూ తాను పడనన్నారు. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మిగతా 2వ పేజీలో...



## వారి వల్లే బీజేపీకి నష్టం

- ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై రాజాసింగ్ లేఖ
- కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం
- వారు బయటకు పోతేనే రాష్ట్రంలో బీజేపీకి అధికారం
- రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ

2లో

# నేడు జనసేన విజయకేతన సభ

- భారీగా ఏర్పాట్లు చేసిన పార్టీనేతలు
- దగ్గరుండి పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల

**కాకినాడ,నీలగిరివార్త :** జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభను శుక్రవారం పిఠాపురంలో జరుగనుంది. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అంచనాలకు మించి విజయవంతం చేసేందుకు ఆ పార్టీ ఎక్కడికక్కడ పక్కా ఏర్పాట్లు చేసారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌లో రెండు లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. రాష్ట్రంతోపాటు తెలంగాణ, బెంగళూరు, చెన్నై తదితర రాష్ట్రాల నుంచి లక్షల మంది సభకు వస్తారని అంచనా. దీంతో స్వయంగా మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ లోనే మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభకు వచ్చే వీరికి ఎక్కడా ఏ ఇబ్బంది ఎదురు కాకుండా వేలాదిమంది పోలీసులు, అంబులెన్స్‌లు, భోజన వసతి కల్పిస్తున్నారు.



ఉమ్మ డి తూర్పుగోదావరి జిల్లా రాజకీయంగా సెంటి మెంట్‌గా మారిన నేపథ్యంలో ఇక్కడి నుంచే తన విజయకేతన సభను నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో పవన్ సైతం సభావేదికకు విజయకేతన సభ అని స్వయంగా నామకరణం చేశారు. అలాగే సభకు మూడు ప్రవేశ ద్వారాలు ఏర్పాటుచేయగా, వాటికి పిఠాపురం రాజా శ్రీరాజా సూర్యారావు బహుదూర్, విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్, అపర అన్న పూర్ణ డొక్కా సీతమ్మల పేర్లు పెట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యం కల్పించారు. రాజకీయంగా ఇన్నేళ్లల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన జనసేనకు 2024 ఎన్నికలు కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టడం, తొలిసారి అధికారంలోకి రావడంతో సాకారమైన కలను అచ్చొచ్చిన గోదావరి జిల్లా నుంచే పంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడే సభ నిర్వహిస్తున్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో అందరి దృష్టి పిఠాపురంపైనే పడింది. తనకు రాజకీయంగా అండగా నిలబడుతోన్న గోదావరి జిల్లాలోని పిఠాపురం నుంచే 2024లో బరిలోకి దిగారు. అఖండ మెజార్టీతో

మిగతా 2వ పేజీలో...

# విద్యుత్ వాడకమే అభివృద్ధి సూచిక

- విద్యుత్ సంస్కరణలతో గాడిలో పెట్టా
- ప్రపంచబ్యాంక్ జీతగాడినని ఎద్దేవా చేసారు
- అయినా ముందుచూపుతో మిగులు విద్యుత్ సాధించా
- సోలార్ విద్యుత్‌తో మిగులు విద్యుత్ సాధించేలా ప్రణాళిక
- విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం చంద్రబాబు



**అమరావతి- నీలగిరివార్త :** ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ వినియోగం అన్నది అభివృద్ధికి సూచిక అన్నారు. ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలో కరెంటు కోతల సమ-యంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని.. రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. ఏపీలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. అయితే 2019-24లో అసమర్థ పాలన

మిగతా 2వ పేజీలో...

# దివ్యాంగురాలికి మల్లెల గ్రూప్స్ చేయూత

**పండ్ల వ్యాపారంకు ఆర్థిక సాయం అందించిన మల్లెల జీవన్ సుశీల్**



నీలగిరి వార్త

ఎమ్మిగనూరు పట్టణం, కలుగొట్ల రోడ్డు ఎస్సీ కాలనీలో నివాసం ఉండుచున్న దివ్యాంగురాలైన యం. శ్యామల కు ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి, మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు తనయుడు మల్లెల జీవన్ సుశీల్ టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న తో కలిసి గురువారం పండ్ల వ్యాపారం నిర్వహణకు పదివేల రూపాయలను ఆర్థిక సాయం అందించి చేయూతనిచ్చారు. వివరాల్లోకెళితే... ఎస్సీ కాలనీకి చెందిన దివ్యాంగురాలు శ్యామల తల్లిదండ్రులు అనారోగ్యం పాలై కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. దివ్యాంగురాలు శ్యామల కు వస్తున్న ప్రభుత్వ పింఛన్ కుటుంబ పోషణకు సరిపోవడం లేదు. దీంతో ఆ అమ్మాయి పండ్ల వ్యాపారం చేయాలని ఆలోచించి మానవతావాది అయిన మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు కు ఆర్థిక సాయం అందించాలని కోరింది. దీంతో స్పందించిన ఆయన తన కుమారుడు మల్లెల జీవన్ సుశీల ద్వారా మల్లెల గ్రూప్స్ తరఫున పండ్ల వ్యాపార నిర్వహణకు పదివేల రూపాయలను ఆర్థిక సాయం అందించి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల గ్రూప్స్ సభ్యులు యు.కె. బాలు మహేష్,యు.కె. గంగాధర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బ్యాంకుల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



నీలగిరి వార్త ఎమ్మిగనూరు : మార్చి 13

కేంద్ర ప్రభుత్వ బ్యాంకులలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి రాముడు డిమాండ్ చేశారు. గురువారం మార్చి 24 25 కేంద్ర ప్రభుత్వ బ్యాంకులలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని బ్యాంకు ఉద్యోగులు చేపట్టే సమ్మెకు మద్దతుగా సిఐటియు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు తాలూకా కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి శాఖ ప్రస్తుతము బ్యాంకులలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని అదేవిధంగా ఏళ్ల తరబడి బ్యాంకులలో పోస్టులు భర్తీ చేయకుండా ఫిక్స్ టర్మ్ ఉద్యోగులను తాత్కాలికంగా కేంద్ర ప్రభుత్వం నియమించడం సరైనది కాదన్నారు ప్రభుత్వ రంగ సంస్థలు క్రమేనా ప్రైవేట్ పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని సిఐటియు నాయకులు విమర్శించారు దేశవ్యాప్తంగా యునైటెడ్ ఫారం బ్యాంక్స్ యూనియన్స్ ఆధ్వర్యంలో చేపట్టే మార్చ్ 24 25 జరగబోయే సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రత్యక్షంగా బ్యాంకు ఉద్యోగులకు అండగా ఉంటుందని సిఐటియు నాయకులు తెలిపారు.ప్రజలకు ఖాతాదారులకు బ్యాంకు ఉద్యోగులు ఎన్నో రకాల సేవలు అందిస్తున్నారు ప్రస్తుతము ఖాళీ పోస్టులు ఉన్నందువల్ల పని భారం పెరుగుతుంది కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా ఉద్యోగులకు వ్యతిరేకంగా ఫిక్స్ టర్మ్ ఉద్యోగులను నియమించడం పట్ల బ్యాంకు జవాబుదారితనం తగ్గుతుంది. ఖాతాదారులకు సేవలు అందించడానికి సంపూర్ణ సహకారము ప్రస్తుత ఉద్యోగుల అందిస్తున్నారని తెలిపారు కాబట్టి బ్యాంకు ఉద్యోగులు చేపట్టే మార్చి 24 25 సమ్మెకు ఖాతాదారులు ప్రజలు ఉద్యోగులు వ్యాపారస్తులు సహకరించగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు నాయకులు వీరేష నారాయణ సిఐటియు నాయకులు పి రాజు కే కాజా పాల్గొన్నారు.

# ఇరుకు రోడ్లతో ఇబ్బందులు పడుతున్న మల్లంపేట్ గ్రామస్తులు,.



కూకట్ పల్లి మార్చి 13 నీలగిరి వార్త

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని మల్లంపేట్ ఔటర్ రింగ్ రోడ్ నుండి ఎగ్జిట్ ఫోర్ వేయడం వల్ల మల్లంపేట గ్రామం నుండి వెళ్లే వాహనాల సంఖ్య పెరిగింది దీనివల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే ఎగ్జిట్ ఫోర్ ఎత్తివేయాలని లేదంటే వాహనాలను దారి మళ్లించాలని మల్లంపేట్ గ్రామస్తులు ఈరోజు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ బాచుపల్లి నుండి మల్లంపేట్ బౌరంపేట్ మీదుగా వచ్చే గండి మైసమ్మ రోడ్డు 100 ఫీట్ల రోడ్డును ఇక్కడ ఉన్నటువంటి ఎమ్మెల్యే 60 ఫీట్లు వేయడం వల్ల చాలా ఇబ్బందులు గురవుతున్నామని ఎగ్జిట్ ఫోర్ నుండి వచ్చే వాహనాలు అధికమవడంతో పిల్లలు పెద్దలు రోడ్డు ప్రమాద బారిన పడుతున్నారని ఈ విషయమై అధికారుల దృష్టికి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని దానివల్లే గ్రామస్తులంతా ఒకటై ఈ ధర్నాలో పాల్గొన్నారు ఆయన అన్నారు ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే అధికారులు చొరవ తీసుకొని వెంటనే రోడ్ పరిధి పెంచాలి లేదంటే ఎగ్జిట్ ఫోర్ ఎత్తివేయాలని వారు కోరారు ఈ ధర్నా కార్యక్రమంలో మల్లంపేట్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జంట నగరాల వ్యాప్తంగా హెూలీ నేపథ్యంలో ఆంక్షలు విధించిన సిపి సివి ఆనంద్



కూకట్ పల్లి మార్చి 13 నీలగిరి వార్త

హెూలీ నేపథ్యంలో హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలలో ఆంక్షలు విధిస్తున్నట్లు సిపి సివి ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రేపు ఉదయం 6 గంటల నుండి శనివారం ఉదయం 6 గంటల వరకు మొత్తం 24 గంటలు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన అన్నారు. మద్యం షాపులతో సహా గ్రేటర్ పరిధిలో ఎక్కువగా రద్దీగా ఉండే ప్రాంతాలలో ఆంక్షలు ఉంటాయ న్నారు రోడ్లపై వెళ్లే వారిపై అకారణంగా రంగులు చల్లినా అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు నిబంధనలను అతిక్రమిస్తే చట్టప్రకారం జైలు శిక్షలు ఉంటాయని ఆయన అన్నారు. డీజే లు లౌడ్ స్పీకర్లు వాడవద్దని అలా వాడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.


NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త



తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శుక్రవారం 14-3-2025




# జిల్లా ప్రజలు హెూలీ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర**

**- హెూలీ పండుగ సందర్భంగా ప్రజల శాంతి భద్రతలను పరిరక్షించేందుకు జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర కొన్ని సూచనలతో హెూలీ పండుగను సురక్షితంగా జరుపుకోవాలని తెలిపారు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లా ప్రజలకు ఎస్పీ తెలిపిన సూచనలు , జాగ్రత్తలు.

14-03-2025 నాడు 6:00 గంటల నుండి 12 గంటల వరకు హెూలీ పండుగ జరుపుకోవాలి.

సురక్షితమైన రంగులను ఉపయోగించండి, హానికరమైన రసాయనాలున్న రంగులను వాడకండి.

ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు మరియు వాహనాలపై రంగులు లేదా రంగు నీటిని విసరడం కఠినంగా నిషేధించబడింది.

ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దు %-% నీటి బెలూన్లు, గాజు పొడి కలిపిన రంగులు వాడరాదు.

ఎవరైనా తమ అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పూయడం, శారీరక లేదా మానసిక వేధింపులకు గురిచేయడం తీవ్రంగా నేరంగా పరిగణించబడుతుంది.



పబ్లిక్ రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు చేయడం నిషేధం. మద్యం సేవించి వాహనం నడపకండి %-% మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం మరియు చట్టవిరుద్ధం.

ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలను సమూహాలుగా తరలించడం, వీధుల్లో అవాంఛిత రీతిలో తిరగడం అనుమతించబడదు.

అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్లకు కాల్ చేయండి %-% ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి.

శాంతిభద్రతలకు భంగం కలిగించే, ప్రజలకు అసౌకర్యం లేదా ప్రమాదం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించబడును.

ఫేస్బుక్లో గాని, ఇంస్టాగ్రామ్ లో గాని, మరి ఏ విధమైన సోషల్ మీడియా సైట్లలో అసత్య ప్రచార పోస్టులను పోస్ట్ చేసినచో వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడును.

చెరువులు మరియు కుంటలలో లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు.

ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు.

తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని విజ్ఞప్తి చేసినారు.

ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.ప్రజలు హెూలీ పండుగను అందరూ ఆనందంగా, సౌహార్దతను కాపాడుతూ, సురక్షితంగా హెూలీ జరుపుకోవాలని కోరుకుంటున్నాము అని తెలిపారు.

# ఏబీవీపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో ఏవోకి వినతిపత్రం అందజేత

**బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి**

**పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.**

**ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలి.**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలి. టి ఏ ఎఫ్ ఆర్ సి తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి.

వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని ఏబీవీపీ రాష్ట్ర శాఖ డిమాండ్ చేస్తున్నది.విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తున్నది. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించి, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటు.

తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు బీసీ, ఎస్సీ, ఎస్టీ బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే, వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయల ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయి.ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారు.విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారు.

రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా కొన్ని నెలల క్రితం ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయి, ఇప్పుడు బకాయిలను విడుదల చేయకపోతే సెమిస్టర్ పరీక్షలను బహిష్కరిస్తామని అంటున్నాయి.అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, ఇది చాలా



దారుణం. విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపురించింది. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారు.( ఉదా,, కాకతీయ యూనివర్సిటీ బడ్జెట్ 380 కోట్లు అయితే ప్రభుత్వ బ్లాక్ గ్రాంట్ 120 కోట్లు).

గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదు వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు, ముక్కు పచ్చలారని పిల్లల మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కింది, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యంగా జరుగుతున్నది.

చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు, ఐటిఐ కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారు.

రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70% ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయి, పార్ట్ టైం, కాంట్రాక్టు ఫ్యాకల్టీయే దిక్కైంది, కొన్నిచోట్ల పాఠాలుచెప్పకుండానే పరీక్షలు పెట్టే పరిస్థితి దాపురించిందంటే పరిస్థితి ఎంతదారుణంగా వుందోఅర్థంచేసుకోవాలి.3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50% ఖాళీలతో నెట్టుకొస్తున్నారు. యూనివర్సిటీలకు విసి లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్ళను మాత్రం నియమించకుండా చోద్యంచూస్తున్నది.రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐటిఐ, వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లతోనే బోధన నడుస్తున్నది.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు,గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను,నిరుద్యోగులను నట్టేటముంచింది. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను ధోకా చేస్తున్నది. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నది తప్పితే కొత్త నోటిఫికేషన్ల విడుదలకు చర్యలు తీసుకోవట్లేదు. యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డు లను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నది. ప్రొఫెషనల్ కోర్సులను అందిస్తున్న ప్రైవేటు, అటానమస్ కళాశాలల్లో ఫీజులు పెంపునకు ప్రతిపాదించిన టి ఏ ఎఫ్ ఆర్ సి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ఈ నిర్ణయం వల్ల యాజమాన్యాలు విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తూ, ఉన్నత విద్యను పేద వర్గాల విద్యార్థులకు దూరం చేస్తున్నాయి, మెరిట్ విద్యార్థులు అధిక ఫీజుల కారణంగా ఆయా కళాశాలల్లో సీటు పొందలేకపోతున్నారు.

వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించడంతో పాటుగా, పెండింగ్లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, టి ఏ ఎఫ్ ఆర్ సి తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని,యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాం. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదు.

ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ ప్రత్యూష రెడ్డిబీ కామారెడ్డి జిల్లా కన్వీనర్ రోహిత్బీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకటేష్బీ ఎస్ఎఫ్ఎస్ టౌన్ కన్వీనర్ అల్తాఫ్బీగవర్నమెంట్ కాలేజ్ ప్రెసిడెంట్ బీ పవన్ దత్త బీ శశి బీ రాకేష్ మరియు తదితర విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది.

# దివ్యాంగ విద్యార్థులకు బోధన అందిస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ చేయాలి

**సుప్రీమ్ కోర్టు కీలక తీర్పు**

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2023-24 లెక్కల ప్రకారం 81000 మంది దివ్యాంగ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయి ఉన్నారు.ప్రస్తుతం విద్యా శాఖ నందు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక ఉపాధ్యాయులైన ఐఇఆర్పి లు 790 మంది గత 19 సంవత్సరాలుగా విద్యాబోధన అందిస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు.సుప్రీమ్ కోర్టు తేది 07/03/2025 రోజున ఇచ్చిన తీర్పు ప్రకారం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో దివ్యాంగ పిల్లలకు విద్యాబోధన అందిస్తూ కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న రోజు వారి వేతనం కింద పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను వారి యొక్క సర్వీసును పరిగణలోకి తీసుకొని వారికి పే స్కేల్ ఇవ్వాలని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును వెలువరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నందు ప్రస్తుతం 790 మంది ప్రత్యేక ఉపాధ్యాయులైన ఐ ఈ ఆర్ పి లు గత 19 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తూ దివ్యాంగ పిల్లలకు విద్యాబోధన అందించడం జరుగుతుంది. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి మహారాష్ట్ర నందు 3100 మందినీ,మణిపూర్ రాష్ట్రం నందు 272 మందినీ, హర్యానా రాష్ట్రంలో 146 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ చేయడం జరిగింది.ప్రస్తుతం పని చేస్తున్న ఐ ఈ ఆర్ పి లు ప్రత్యేక విద్యకు సంబంధించి



విద్యార్హతలు కలిగి ఉండి, రిహాబిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేత గుర్తింపబడిన సర్టిఫికెట్ను కలిగి ఉండి నోటిఫికేషన్ ద్వారా రాత పరీక్ష నిర్వహించి రోస్టర్ కం రిజర్వేషన్ పద్ధతిలో నియమించడం జరిగింది.

గత ప్రభుత్వం 2020-21 విద్యా సంవత్సరం లెక్కల ప్రకారం జీవో ఎంఎస్ నెంబర్ 97 ప్రకారం 18500 మంది పిల్లల సంఖ్య ప్రకారం 1523 పోస్ట్ లు (ప్రాథమిక స్థాయిలో 796 ఎస్ జి టి పోస్ట్ లు , ఉన్నత స్థాయిలో 727 పోస్ట్ లు శాంక్షన్ చేయడం జరిగింది.ఇందులో ప్రమోషన్ ల కోసం 516 పోస్ట్ లను పక్కన పెట్టడం జరిగింది.అందులో ప్రమోషన్ కి ఎలిజిబుల్ అయినా ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్ జి టి లు లేక పోవడం వల్ల 384 స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీ గా ఉన్నాయి.అదే విధంగా నోటిఫికేషన్ ఇచ్చిన 796 ఎస్జీటీ పోస్ట్ లలో 277 ఎస్జీటీ పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయి,అలాగే నోటిఫికేషన్ ఇచ్చిన 220 స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ లలో 30 స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీగా మిగిలి ఉన్నాయి.మొత్తంగా 670 పోస్టుల వరకు ఖాళీగా ఉన్నాయి.

కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 19 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో నమోదైన దివ్యాంగ పిల్లలకు విద్యాబోధన అందిస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులైన ఐ ఈ ఆర్ పి ల సర్వీస్ ని పరిగణలోకి తీసుకొని వారికి సుప్రీంకోర్టు ధర్మాసనం తేది : 07/03/2025 రోజున ఇచ్చిన తీర్పు ప్రకారం పే స్కేల్ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐ ఈ ఆర్ పి ల సంఘం పక్షాన రాష్ట్ర అధ్యక్షులు రాఘవేందర్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిపెల్లి రమేష్ రాష్ట్ర ప్రభుత్వమును కోరారు.

# జకుత్బుల్లాపూర్ బాబా ఖాన్ చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



కూకట్ పల్లి మార్చి 13 నీలగిరి వార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని బాబా ఖాన్ చెరువు వద్ద నీటిపారుదల అలుగు పారకుండా నాలాను ఆక్రమించి ప్రైమ్ ఆర్క్ గృహ సముదాయం నిర్మించారని గతంలో రైతులు కోర్టును ఆశ్రయించారు. ఈ విషయమై కోర్టు ఆదేశాల మేరకు గురువారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ మున్సిపల్ రెవిన్యూ అధికారులు మరియు ఇరిగేషన్ అధికారులతో కలిసి బాబా ఖాన్ చెరువును అక్రమంగా నిర్మించిన గృహ సముదాయాలను సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు ఆదేశాల మేరకు అక్రమంగా నిర్మించిన ప్రైమ్ ఆర్క్ సముదాయాన్ని కూల్చివేయక తప్పదని దీనివల్ల ఇక్కడ కింద ఉన్న రైతులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో చెరువులను ఆక్రమించి నాలలను ఆక్రమించి అక్రమంగా నిర్మించిన అక్రమ కట్టడాలను త్వరలో కూల్చివేస్తామని ఆయన అన్నారు. వీటివల్ల భవిష్యత్ తరాలకు చాలా ఇబ్బంది ఏర్పడతాయని ఈ విషయాన్ని ఆక్రమణదారులు గమనించాలని ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మున్సిపల్ రెవిన్యూ అధికారులు మరియు ఇరిగేషన్ అధికారులు స్థానికులు రైతులు పాల్గొన్నారు.

# మాజీ మేయర్‌ని కలిసి ఇందిరమ్మ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని వినతి



కూకట్ పల్లి మార్చి 13 నీలగిరి వార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని ఇందిరమ్మ కాలనీలో నీరు సరిగా లేక రోడ్లు సరిగా లేక అవస్థలు పడుతున్న కాలనీవాసులు మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని కలిసి సమస్యలు విన్నవించారు. తమ సమస్యలు వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని వారు కోరారు 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ టు కాలనీవాసులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మీరా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి ఆలయ 17వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవం కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

మియాపూర్ డివిజన్ పరిధిలో ని బి.కె.ఎన్క్లేవ్ కాలనీలోని శ్రీ పద్మావతి ఆండాళ్ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 17వ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన స్వామి వారి కల్యాణ మహోత్సవం 17వ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో వారిని సత్కరించి స్వామి వారి ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మియపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు, సత్యారెడ్డి, శంకర్ గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, శరత్. సాంబశివరావు, కుమార్, రాయికోటి శ్రీకాంత్, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ సర్కిల్ ఆర్ పీ లకు ( రిజర్వ్ సోర్స్ కు) డ్రెస్ కోడ్ అందజేసిన బాలింగ్ గౌతమ్ గౌడ్



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

చందానగర్ అంబేద్కర్ కళ్యాణ మండపంలో స్థానిక శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ అరికపూడి గాంధీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ , డీసీ మోహన్ రెడ్డి కార్పొరేటర్ మంజులరఘునాథ రెడ్డి కలిసి ఆర్.పీ.లకు చీరలు డ్రెస్ కోడ్ పంపిణీ చేశారు. అనంతరం మహిళలు అన్ని రంగాల్లో రాణించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ ఉషారాణి, సహలక్ష్మి గౌడ్,రుకుమిణి, వర్సెస్ లక్ష్మి,మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ రఘునాథ్ రెడ్డి కరుణాకర్‌గౌడ్ లక్ష్మారెడ్డి పవన్ గౌడ్ మల్లేష్ గౌడ్, భగత్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్, బల్లాల, సాయి, ముఖేందర్ రావు, ఆర్. పి పుష్ప, కళ్యాణి, ఆశా, సువర్ణ, ప్రవీణ్సుల్తానా, ప్రవ్వతి, లత, అప్రాణ, అంజలి పాల్గొన్నారు.

# పూరీ తీరాన ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను నిర్వహించిన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్

- ఎమ్మెల్సీ కవిత సైకత శిల్పంను ఏర్పాటు చేసిన రవీందర్ యాదవ్
- ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు
- కళాకారులతో కలిసి రవీందర్ యాదవ్ బర్త్ డే వేడుకలు నిర్వహణ
- వారికి నూతన వస్త్రాలను అందించిన రవీందర్ యాదవ్
- పర్యాటకులను ఆకట్టుకుంటున్న సైకత శిల్పం
- కవిత ది ఫేస్ బిహైండ్ బతుకమ్మ గ్లోబల్ రీచ్
- ఎమ్మెల్సీ కవితపై ఉన్న అభిమానంతో స్వయంగా పూరీ వెళ్లి సంబరాలు
- స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తున్న డ్రోన్ వీడియో

శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

పూరీలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను శేరిలింగంపల్లికి చెందిన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఘనంగా నిర్వహించారు. పూరీ తీరాన ఎమ్మెల్సీ కవిత సైకత శిల్పాన్ని ఏర్పాటు చేశారు. జన్మదినం సందర్భంగా ఒడిశా కళాకారుల నృత్యాలు స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. పూరీ సముద్రం చెంద రూపుదిద్దిన సైకత శిల్పం చూపరులను ఆకట్టుకుంటుంది. సైకత శిల్పంలో కవిత ది ఫేస్ బిహైండ్ బతుకమ్మ గ్లోబల్ రీచ్ అని అందులో పేర్కొన్నారు. అచ్చం ఎమ్మెల్సీ కవితలా రూపుదిద్దిన సైకత శిల్పం చెంత కళాకారులతో కలిసి భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఎమ్మెల్సీ కవిత బర్త్ డే వేడుకలను జరుపుకున్నారు. కళాకారులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. పలువురు కళాకారులకు నూతన వస్త్రాలను అందజేశారు. వారితో కలిసి శుభాకాంక్షలను తెలుపుతూ వీడియోను రూపుదిద్దారు. డ్రోన్ తో సైకత శిల్పాన్ని, కళాకారుల నృత్యాలను చిత్రీకరించారు. బర్త్ డే సందర్భంగా ఎమ్మెల్సీ కవితపై ఉన్న అభిమానాన్ని రవీందర్ యాదవ్ చాటుకున్నారు. హైదరాబాద్ లోనూ పలు చోట్ల బర్త్ డే వేడుకలను రవీందర్ యాదవ్ అనుచరులు నిర్వహించారు. రాణిరుద్రమ లాంటి రాజసం ఎమ్మెల్సీ కవితదని ఈ సందర్భంగా కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మలి దశలో కీలక పాత్ర పోషించారని వెల్లడించారు.






తెలంగాణ బతుకమ్మను, సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ఎమ్మెల్సీ కవిత అని స్పష్టం చేశారు. నాడు ఎంపీగా, నేడు ఎమ్మెల్సీగా రాష్ట్రం అభివృద్ధి కోసం, ప్రజా సేవ కోసం నిరంతరం తపిస్తారన్నారు. ఆపద వస్తే ముందుండే వ్యక్తి ఎమ్మెల్సీ కవిత అని రవీందర్ యాదవ్ అన్నారు. కేసీఆర్ అడుగు జాడలో నడుస్తూ తండ్రికి తగ్గ తనయగా రాణిస్తున్నారని స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహా మేరకే జగదీష్ రెడ్డి సస్పెండ్: హరీష్ రావు

కూకట్ పల్లి మార్చి 13 నీలగిరి వార్త

శాసనసభ చరిత్రలో ఈరోజు బ్లాక్ డే అని ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిక మేరకే జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేశారని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. శాసనసభ చరిత్రలో దళిత కార్డును అడ్డం పెట్టుకుని ప్రభుత్వం రాజకీయం చేస్తుందని ఆయన అన్నారు. స్పీకర్ పై జగదీష్ రెడ్డి ఏకవాచకం వాడలేదని ఒకవేళ వాడి ఉంటే శాసనసభ నియమాల పుస్తకంలో ఏకవచనం వాడటం తప్పుగా లేదన్నారు. ఈ విషయాన్ని గమనించనీ స్పీకర్ జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేశారని ఇది అన్యాయమని ఆయన అన్నారు. దళిత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ నీ అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని ఆయన అన్నారు. మరోపక్క బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ జగదీష్ రెడ్డి సస్పెన్షన్ అన్యాయమని అనని మాటలు అన్నట్టుగా చూపి జగదీశ్ రెడ్డినీ అన్యాయంగా సస్పెండ్ చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ నుంచి బయటికి వచ్చే అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆయన నిరసన చేపట్టారు. ఏదైనా తప్పుగా



మాట్లాడితే సభలో విచారం వ్యక్తం చేస్తామని చెప్పినప్పటికీ కూడా మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు రేపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఐ ఎన్ సి దిష్టిబొమ్మలు దహనం చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# సంకెళ్ళ శివ కుమార్ -కీర్తి ముదిరాజ్‌ల కుమారుడు చార్విక్ పుట్టిన రోజు వేడుకలు

**హాజరై పెద్దమ్మ తల్లి చిత్రపటం బహుకరించిన మెపా**

కూకట్ పల్లి మార్చి 13 నీలగిరి వార్త

చెన్నారావుపేట మండలం కి చెందిన సంకెళ్ళ శివ కుమార్ – కీర్తి ముదిరాజ్ ల కుమారుడు చార్విక్ ముదిరాజ్ మొదటి పుట్టిన రోజు వేడుకలు వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సంకెళ్ళ శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో %వీజుూా% (మెపా) ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు ముఖ్య అతిథిలుగా హాజరై పెద్దమ్మ తల్లి చిత్రపటం బహుకరించి ఆశీర్వదించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గంలో ఏ ఇంట్లో శుభకార్యం జరిగినా మెపా ఆశీర్వాదం ఉంటుందని తెలిపారు. ప్రతి ముదిరాజ్ తమ బిడ్డలకు పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేయాలని తెలిపారు. అలా పేరు చివరన ముదిరాజ్ ని రాసుకోవడం వల్ల సమాజంలో పరిచయాలు పెరుగుతాయాన్ని అన్నారు. ఈ సందర్భంగా వేడుకకు వచ్చిన వివిధ గ్రామాల ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కాసేపు ఉత్సాహంగా మాటా ్లడారు. ఆయా ప్రాంతాలు, గ్రామాల్లో ముదిరాజ్ బిడ్డల సామాజిక ఆర్థిక స్థితిగతులపై ఆరా తీశారు. ఈ







కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామకృష్ణ,దండు చిరంజీవి, బోనాల రమేష్, నీరటి రాజు, మెపా వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్,హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ సుందర్,బొమ్మర బోయిన రాజ్ కుమార్,కోటి, ప్రవీణ్,గణేష్,కమలాకర్, నీరటి మురళీ,సంకెళ్ళ శ్రీకాంత్, సదానందం, సూర రాజు, నవీన్, నాసు సుధాకర్, వెంగల శ్రీకాంత్ ముదిరాజ్,బొనగిరి రాజు లతో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఫలితాలను విడుదల చేయాలి: పాల్వాయి బాలయ్య



మద్దిరాల నీలగిరి వార్త మార్చి 14

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో రెండు రోజులుగా కొనసాగుతున్న నిరసన దీక్ష మండల కేంద్రం మద్దిరాలలో అంబేద్కర్ చౌరస్తా లో కొనసాగుతున్న నిరసన దీక్షలు ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండల ఇన్చార్జి కొడిశాల లింగయ్య ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి ఈ దీక్షకు కాసర్ల విజయ్ కుమార్ జిల్లా నాయకులు ముఖ్యఅతిథిగా పాల్గొని దీక్షను ప్రారంభించారు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పాల్వాయి బాలయ్య మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసిన తర్వాత నే తెలంగాణలో గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగ ఫలితాలను మరియు నియామకాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మద్దిరాల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఎమ్మార్పిఎస్ నిరసన దీక్ష కార్యక్రమాలు చేపట్టడం జరిగినది ఈ నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరొకవైపు ఎస్సీ వర్గీకరణ జరగకుండా గ్రూప్ 1 గ్రూప్–2 గ్రూప్ 3 ఉద్యోగ ఫలితాలను ఉద్యోగ నియామకాలను విడుదల చేస్తూ మాదిగ మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తున్నాడని తెలిపారు స్వార్ధపర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర ప్రభుత్వం తలవగ్గి వర్గీకరణ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు దానికి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల చేతుల్లో తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నే వర్గీకరణ ప్రక్రియను శాస్త్రీయంగా న్యాయబద్ధంగా అన్ని ఉపకులాలకు సామాజిక న్యాయం జరిగే విధంగా వేగవంతం చేయాలని అన్నారు అప్పటివరకు ఎలాంటి ఉద్యోగ ఉద్యోగ నియామకాలు చేపట్ట రాదని డిమాండ్ చేశారు ఈ దీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు రాంపాక సత్తయ్య మాదిగ రాంపాక వెంకన్న మాదిగ రాంపాక బాబు మాదిగ ధరావత్ షాంప్ల తదితరులు పాల్గొన్నారు.

# శుక్రవారం హెూలీ నిర్ణయం చేసిన దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం



దేవరకొండ నీలగిరి వార్త

హెూలీ పండుగ నిర్ణయం దేవరకొండ నియోజకవర్గం ప్రజలందరూ హెూలీ పండుగను ఆరోగ్యవంతంగా ఆహ్లాదకరంగా జరుపుకోవాలని దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కురుమేటి రవి ప్రసాద్ శర్మ పత్రికా ముఖంగా తెలియజేశారు. గురువారం రాత్రి తేదీ 13/3/25 రోజున కామ దహనం శుక్రవారం తేదీ 14/3/25 రోజున హెూలీ ఉత్సవం జరుపుకోవాలని తెలియజేశారు. హెూలీని కెమికల్ కలర్ కాకుండా మోదుగు పూలతో తయారుచేసిన రంగులతో ఆడుకోవాలని ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కన్వీనర్ కురుమేటి వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు బహుగానం చంద్రశేఖర్ శర్మ, సురభి ప్రభాకర్ శర్మ ,సురభి కృష్ణ శర్మ, సురభి సత్యనారాయణ, గారపాటి భాస్కర శర్మ, గాదే కిషోర్ శర్మ ,గిరిధర్ రావు, రజినీకాంత్, గంపా శశి కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు పంపిణీ



దేవరకొండ నీలగిరి వార్త

జ్ఞానాన్ని ఎవరు దొంగలించలేరని చదివే కొద్ది పెరిగేది జ్ఞానమని జ్ఞానం పెంపొందించుకుంటూ ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించాలని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. డిండి కస్తూర్బా పాఠశాల విద్యార్థినిలకు లయన్ దాచేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం పరీక్ష సామాగ్రిని అందించారు .ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పేదల అవసరాలను గుర్తించి అందించేందుకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ , దాచేపల్లి రాధాకృష్ణ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయినీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల వేణారెడ్డి ని ఘనంగా సన్మానించిన సూర్యాపేట మున్సిపల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మరియు డైరెక్టర్ లను గురువారం నాడు వైట్ హౌస్ లో మున్సిపల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టర్ ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టర్ లు సయ్యద్ జలీల్ పాషా, దాసరి కిరణ్, బాబూజి రావు, శ్రీనివాస రెడ్డి, రాంబాబు, శివరాత్రి కృష్ణయ్య, అంగడి ఉపేందర్, తండు పరమేష్, బత్తుల సురేష్, వీరాచారి, కోలనాగరాజు, సయ్యద్ అబ్దుల్ రహమాన్, ఆర్ నాగరాజు, రాపోలు మహేష్, ఈదుల సుదర్శన్, శశి, బూక్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మమోడల్ హౌస్ నిర్మాణంను పరిశీలించిన తాసిల్దార్



మద్దిరాల నీలగిరి వార్త మార్చి 14

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం ను పరిశీలించడం జరిగినది మండల కేంద్రలో ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం ను తహసిల్దార్ అమీన్ సింగ్ ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు మరియు వర్షాకాల సీజన్ కు సంబంధించిన వర్షాపాతమును కొలిచే పరికరమును పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజనల్ డిప్యూటీఎస్ఓ విజయ్ కుమార్ మరియు మండల ఎంపీఎస్ఓ మల్సూర్ పాల్గొనడం జరిగింది.

## స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం



నీలగిరి వార్త, సూర్యాపేట:-

విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించినట్లు క్రిసెంట్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ రామసాని రాజు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తులసమ్మ హొటల్ సమీపంలోని క్రిసెంట్ గ్రామర్ స్కూల్లో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా,ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు సిఎం, మంత్రులు,కలెక్టర్ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. స్వపరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ స్వపరిపాలన దినోత్సవంలో ప్రధానమంత్రిగా రిషిత, గవర్నర్ సాత్విక,అఖిల, దక్షేష్,రాష్ట్రపతిగా వరూధిని, నీరజ, శివాని,సీఎంగా అభిషేక్, చైత్ర శ్రీ, విద్యాశాఖ మంత్రిగా అభివర్షిత్, కలెక్టర్‌గా మామిడి రిహాల్, మనస్విని, రిత్విక, గగన చంద్రిక,లౌక్య,చేతన్, హర్షిత్ కుమార్,ప్రిన్సిపాల్ గా తరుణ్, గౌతమ్, అతీఫ్, కళ్యాణి,యాసిన్ మాలిక్ లు తమ తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామసాని, ఉపాధ్యాయులు రాజు,శిరీష, నాగమణి, వెంకన్న, కళ్యాణి, ఉమ,జరీనా,కరుణ,తిరుపతమ్మ,చైతన్య,సరిత,సమ్రీన్, యశోద,పుష్ప,విద్యార్థులు పాల్గొన్నారు.

## కోయనందు ప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో అన్నవితరణ



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 13

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలోఉన్న ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో,ఖమ్మంజిల్లా ముదిగొండ మండలం వల్లబి గ్రామానికిచెందిన.కోయనందు శ్రీనివాసరావు.అరుణ దంపతుల. కుమారుడు కోయనందు ప్రసాద్ చౌదరి మొదటి వర్ధంతి సందర్భంగాఆశ్రమంలోఉన్న అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్న వితరణ కార్యక్రమంనిర్వహించారు ఈ సందర్భంగా,దాత శ్రీనివాసరావు మాట్లాడుతూ,ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న మాబాబు. చిన్న వయసులో అకాలమరణం చెంది సంవత్సరకాలందాటినా,తను జ్ఞాపకార్థం.వివిధరకాలుగాఎన్నో సామాజికసేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.అందులో భాగంగా.తనమిత్రులుమరియు వివిధ పత్రికలసామాజిక మాధ్యమాలద్వారా,ఈఆశ్రమం గురించితెలుసుకొని.నేడుఈ ఆశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించామని. అలాగే. భవిష్యత్ లో. ఈ ఆశ్రమానికి.తమవంతుఆర్థిక సహాయాన్నిఅందిస్తామని.ఒక ప్రక్క మా బాబు లేని లోటు ఎవరూ తీర్చలేనిదిఅయిన.తన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ. ఇలా నిరాదరణకు గురి అయిన అనాధలకు వృద్ధులకు మానస వికలాంగులకు ఇలాఈకార్యక్రమం నిర్వహించడం. కొంత ఉపశమనం లభించింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో, సూర్యాపేటజిల్లా బిజెపి కార్యవర్గసభ్యులు సాతులూరి హనుమంతరావు, యలమంచిలి శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి విజయ్ కుమార్, కోయ బానుప్రసాద్, అయినాల ప్రభాకర్,రామారావు,ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా తొలి తెలుగు కవయిత్రి మల్లమాంబ 585 వ జయంతి వేడుకలు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

గురువారం ఉరుసు కుమ్మర సంఘం భవనంలో తొలి తెలుగు కవయిత్రి శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన కవి కవయిత్రి ముల్లమాంబ 585 వ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది ముళ్ళమాంబ జయంతి సందర్భంగా పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఐఐటి త్రిబుల్ విద్యార్థులకు బుక్కులు అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆవునూరి బిక్షపతి కుమ్మరి సంఘం అధ్యక్షుడు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవునూ రీ కుమార్ స్వామి ప్రజాపతి ప్రధాన కార్యదర్శి ఆవులూరి రామ్మూర్తి ప్రజాపతి రిటైర్డ్ టీచర్ ఆవులూరి జగదీశ్వర్ డాక్టర్ రాజగోపాల్ కుల పెద్దలు ఆవు నూరి నాగరాజు ఆవు నూరి ఆనందం ఆవునూరిరామన్న ఆవునూరి కుమారస్వామి తదితరులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఎస్ ఎఫ్

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ ) సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న షహీద్ భగత్ సింగ్ స్మరక యువజన ఉత్సవాల పోస్టర్ ను ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం కృషి చేయడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అన్నారు. నేటి యువత లో కొద్దిమంది చెడు వ్యసనాలకు అలవాటుపడి వారి జీవితలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. దేశంకోసం ప్రాణర్పణ చేసిన భగత్ సింగ్ స్ఫూర్తి తో యువజన ఉత్సవాలను నిర్వహించడం ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ సంఘాలు సే నో టూ డ్రగ్స్ నినాదంతో క్యాంపెయిన్ నిర్వహిస్తుండటం జరుగుతుందన్నారు. సామ్రాజ్యవాదులు, బ్రిటిష్ తెల్లదొరలు భారత దేశ ఖనిజాలు, సంపదను దోపిడి చేస్తుంటే దానికి వ్యతిరేకంగా మొదటి సారిగా పోరాడిన వ్యక్తులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ముఖ్యంగా భారతదేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ 23 వ సంవత్సరంలోనే తన ప్రాణాలను దేశం కోసం త్యాగం చేశారు. భారతదేశ సంపద దేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడికి దక్కాలని బ్రిటిష్ వారి దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేసినారు. కాబట్టి ప్రతి ఒక్కరికి దేశ సంపద అందాలి అంటే యువత భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ పాలకుల మీద తిరగబడ్డ వలసిన అవసరం ఉంది. నేటి యువతకు నేటి విద్యార్థులకు అతను దిక్సూచి అని కొనియాడారు.



తెలుసు కాని ని అతనొక అధ్యయనశీలి, అతను ఒక రచయిత, ఆయన రాసిన రచనలు, వ్యాసాలు చూస్తే అప్పటి భారతానికే కాకుండా ఇప్పుడు మన దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు ఆయన వ్యాసాలలో ఒక దిశానిర్దేశం దొరుకుతుంది అని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే, ఆయన రాసిన మత ఘర్షణలు వాటి నివారణ, అంటరానితనం అనే వ్యాసాలలో దేశ ప్రజలు ఎలా మెలగాలో వివరించారు. భగత్ సింగ్ అతను జైలు నుండి, పంజాబ్ విద్యార్థి మహాసభలకు పంపిన సందేశం, దేశం పట్ల రాజకీయాల పట్ల ఎలా ప్రవర్తించాలో రాశారు. కాబట్టి విద్యార్థి లోకమంతా భగత్ సింగ్ స్ఫూర్తి తీసుకుని చదవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి జిల్లాలో భగత్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ కొండమల్లేపల్లి మండల కమిటీ నాయకులూ జొన్నలగడ్డ చరణ్, రామావత్ శ్రీరామ్, సాయి రామ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సభ నుండి సస్పెండ్ చేస్తారా

### కొప్పుల సైదిరెడ్డి మాజీ జెడ్పిటిసి

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ పాలన వైఫల్యాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాన్ని ఎండగడుతూ ప్రజల పక్షాన గొంతు ఎత్తి మాట్లాడిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేయడం ప్రభుత్వ అసమర్థతకు చేతగానితనానికి నిదర్శనమని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు జగదీష్ రెడ్డి సస్పెండ్‌ను ఖండిస్తూ గోపాలపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పీకర్‌ని అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సభలో ప్రజా సమస్యలపై గాని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై గాని మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్రశ్నించే గొంతులను నొక్కి వేయడం ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు రాష్ట్రంలో ఎక్కడి కక్కడ పంటలు ఎండిపోయి రైతాంగం ఆందోళనలో ఉండి ఇప్పటికే 480 మంది పైచిలుకు రైతులు ఆత్మహత్య చేసుకుంటే రైతులకు ఉపశమనం కల్పించే భరోసా ఇచ్చే మాటలను ప్రభుత్వ పెద్దలు మాట్లాడకపోగా రైతుల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ శాసనసభ్యులను సస్పెండ్ చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఏకపక్షంగా



తీసుకున్న జగదీష్ రెడ్డి సస్పెన్షన్ కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ఉద్యమ నేత తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టిన తొలిముఖ్యమంత్రి కెసిఆర్ పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఈ రాష్ట్రంలో ప్రజా పాలన ముసుగులో కొనసాగుతుందని చెప్పడానికి నిదర్శనం అని అన్నారు ఈ రకమైన చర్యలను మేధావులు ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని ముఖ్యమంత్రి భాషతో యావత్ తెలంగాణ సమాజం ఆందోళనకు గురవుతుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చికూరి రాజారావు సీతారాంపురం మాజీ సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ హుస్సేన్ మండల యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య ఉపేందర్ సైదులు పొదిలి ఏడుకొండలు తెప్పని మట్టపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు




### మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ వర్గీకరణ చట్టం అమలు అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు ఆపాలి.

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల: మునగాల మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు, విగ్రహాల వద్ద ఎమ్మార్పీఎస్%డ% ఎం.ఎస్.పి. అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, లంజపల్లి శ్రీనుమాదిగల ఆధ్వర్యంలో నిరసన దీక్షలను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ, ఎం.ఎస్.పి.జిల్లాఅధికారప్రతినిధి ఏపూరి రాజు మాదిగ,లు దీక్షలనుప్రారంభించి మాట్లాడుతూ,ఎ స్సీవర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతూ “ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలను మోసం చేస్తున్నాడని, దీనికి సాక్ష్యం నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి గారే మాట్లాడిన మాటలు మీద నిలబడకపోవడమని తెలియచేయడం జరిగింది. ఆగస్టు 1 నాడు సుప్రీం కోర్టు వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును స్వాగతించి, గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పింది వాస్తవం కదా అని ప్రశ్నించారు. ఒకవైపు మాదిగల మీద ప్రేమ ఉన్నది అంటూనే ఇంకో వైపు మాదిగలకు అన్యాయం చేస్తూ ఉద్యోగ నియామకాలు జరపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించడం జరిగింది. మాదిగలను, మాదిగ ఉపకులలను మోసం చేసిన రాజకీయ పార్టీలు చరిత్రలో నిలబడినట్లు లేదని హెచ్చరించడం జరిగింది. ఇగ రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో మాదిగలు తాడో పేడో తేల్చుకునే రోజు అతి దగ్గర్లో ఉందని హెచ్చరించడం జరిగింది. ఇప్పుడు మా నిరసన దీక్షలు టెంట్ కిందనే ఉన్నవని, భవిష్యత్తులో మాదిగల నిరసనకార్యక్రమాలు రోడ్ల మీదకు వచ్చేలా రేవంత్ రెడ్డి గారు చేస్తున్నారని తెలియచేయడం జరిగింది.అనంతరం నిరవధిక నిరాహార దీక్షలనుఇరమింపజేసిన ఎమ్మార్పీఎస్ మండలనాయకులు మాజీ యూత్ కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు సోమపంగు గోపి,పాల్గొని నిరసనదీక్షను ఇరమింపచేశారు, ఈకార్యక్రమంలో ఎం.ఎస్.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, మొలుగూరి వెంకటేశ్వర్లు, మిట్టగనుపుల రోశయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లపల్లి సైదులు, చిర్రా గణేష్,వీరబాబు, సూరి, కొండలు, తదితరులుపాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ సానుభూతి పరురాలు అలుగూరి వరలక్ష్మి పార్టీకి అందించిన సేవలు మరువలేనివి

### సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు షేక్ సైదా

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:మండలకేంద్రానికి చెందిన సిపిఐఎం సానుభూతి పరురాలు అలుగూరి వరలక్ష్మి పార్టీ కి అందించిన సేవలు మరువలేనివని పార్టీ జిల్లాకమిటీసభ్యులు షేక్ సైదా అన్నారు.గురువారం మునగాలలో వరలక్ష్మి దశదిన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాటా డుతూ, వరలక్ష్మి కుటుంబం నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీకి అంకితమై పనిచేశారని గుర్తుచేశారు. ఏలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిజాయితీగా మచ్చ లేని కమ్యూనిష్టులుగా నిలిచారని కొనియాడారు.

వారి సేవలు నేటి తరానికి ఆదర్శంగా నిలిచాయని గుర్తుచేశారు.వారి కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి తరం యువత ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. అంతకు ముందు వరలక్ష్మి చిత్ర పటానికినాయకులు పూల మాలలువేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘంజిల్లా ఉపాద్యక్షులు దేవరం వెంకటరెడ్డి, సిపిఎంపార్టీ సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మహిళాసంఘం నాయకురాలు వుప్పుల పిచ్చమ్మ,వరలక్ష్మి కమారులు అలుగూరి వీరనారాయణ, అలుగూరి హరినాద్ బాబు,అలుగూరి గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



## వనపర్తి జిల్లా (యువజన కాంగ్రెస్)ఇంచార్జ్‌గా జరుపుల లక్ష్మి-తిరుపతి నియామకం



దేవరకొండ నీలగిరి వార్త

ప్రతాప్ నగర్ గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి ని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవకాశం నాకు కల్పించినందున కాంగ్రెస్ పార్టీ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ, యూత్ కాంగ్రెస్ ని మరింత భలోపేతం చేయడానికి నా వంతుగా శ్రామిస్తాను.నాపై నమ్మకం తో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ చీబ్ అదేశాలతో నన్ను వనపర్తి జిల్లా ఇంచార్జ్ గా నియమించిన రాష్ట్ర ఇంచార్జ్ సురభి ద్వివేది ఖాలీద్ కి, రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి కి ధన్యవాదములు. నా నియామకానికి సహకరించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిజేస్తున్నాను.

## ట్రిపుల్ ఐటి క్యాంపస్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం లోని ప్రభుత్వ భూములను బాసర ట్రిపుల్ఐటి ఇన్చార్జి వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, హైదరాబాద్ జేఎన్టీయూ విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ జగత్ సింగ్, స్థానిక అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు.

బాసర ట్రిపుల్ఐటీ ఎక్స్టెన్షన్ క్యాంపస్ ఏర్పాటుకు స్థల పరిశీలనకు వచ్చిన ఇంచార్జ్ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ గోవర్ధన్, విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూరు హుస్సేన్ లు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రావీణ్యను కలిసి ఎక్స్టెన్షన్ క్యాంపస్ స్థాపనకు కావలసిన భూమి ని గురించి వివరాలను తెలియజేశారు. బాసర ట్రిపుల్ ఐటి క్యాంపస్ ఎక్స్టెన్షన్ ఏర్పాటుకు అనువుగా తొలుతా యాభై ఎకరాల భూమి కావాలని ప్రతిపాదించగా , భవిష్యత్తు అవసరాల కోసం మరో 50 ఎకరాలు (మొత్తం 100 ఎకరాల భూమి) కేటాయించాలని బాసర ట్రిపుల్ ఐటీ ఇన్చార్జ్ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ గోవర్ధన్, ప్రొఫెసర్ మంజూరు హుస్సేన్ లు ప్రాథమిక ప్రతిపాదనలను చేశారు. క్యాంపస్ ఏర్పాటు కోసం కావాల్సిన వంద ఎకరాల భూమి గురించిన వివరాలను కలెక్టర్ తో సమావేశమై వివరించారు.

## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర శాసన మండల సభ్యురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా పోచం మైదాన్ జంక్షన్ లో వద్దిరాజు రవిచంద్ర యువసేన, జాగృతి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సుమారు 300 మందికి ఆలు బిర్యాని పంపిణీ చేయడం జరిగింది, ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ చే కేక్ కట్ చేపించి వృద్ధులు వికలాంగులు బాటసారులకి, ఆటో డ్రైవర్లకు, మున్సిపల్ వర్కర్లకి ఆలు బిర్యాని, కేక్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు రాణి,సందీప్, నాగపూరి రమేష్, బబ్లు, సిరిమల్ల కిరణ్, సామల అజయ్ కుమార్, పసునూటి సుమన్ కుమార్, శ్రీనివాస్, రాజు మాజ్, రబ్బానీ, సుకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిపి సన్ ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ నీలగిరి వార్త.



హనుమకొండ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బాధ్యతలు స్వీకరించగా హనుమ కొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నూతన సిపి సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రావీణ్య మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
హెూళీ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ . డాక్టర్ సత్య శారద జిల్లా ప్రజలకు హెూళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హెూళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయ బద్ధంగా హెూళీ నిర్వహించుకోవాలని కలెక్టర్ కోరారు.

# సైన్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా రైతు లకు సోలార్ సిస్టమ్ పట్ల అవగాహన సదస్సు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
బూర్గంపాడ్ మండల్ బూర్గంపాడ్ గ్రామం రైతు వేదికలో వ్యవసాయం చేయు రైతులకు నూతన వ్యవసాయం పట్ల అవగాహన కల్పిస్తూ, రైతు వారి పంటపోలాళ్ళలోవాతావరణకి అనుకూలంగా వ్యవసాయం చేయాలనీ ప్రస్తుత వాతావరణ రీత్యా రైతువారి వర్షాభావం తక్కువగా ఉండటం వల్ల, బుగర్భ జలాలు ఎండి పోతున్నాయి కావున రైతుల పంట బావులలో నీరు శాతం తగ్గి పంట దిగుబడి తంగ్గు తున్న తరునాన, వాతావరణంకు అనుకరణ పంటలు సాగుచేయగలరు అని తెలియపరచడం జరిగింది. సోలార్ పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో సైన్ స్వచ్ఛద సేవాసౌస్త డైరెక్టర్ %వీ%. బాబు సోలార్ టెక్నిషన్ క్రాంతి కుమార్, సురేష్ సాంబశివరావు తది తర రైతులు పాల్గొన్నారు.

# సంప్రదాయ పద్ధతుల్లో హెూలీ జరుపుకుందాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపనిచ్చారు. హెూలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హెూలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెూలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్ళాసి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు, వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని. హెూలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# యాతాలకుంట టన్నెల్ వేగంతంగా పూర్తి చేసేందుకు చర్యలు

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో సత్తుపల్లి, మార్చి -13:
యాతాలకుంట టన్నెల్ పనులు వేగంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లిలోని యాతాలకుంట టన్నెల్ పనులను, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ లతో కలిసి ట్రాక్టర్ స్వయంగా నడుపుకుంటూ పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూహౌఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లి నియోజకవర్గానికి మంచి పేరు ఉందని అన్నారు. మన ఖమ్మం జిల్లా తలాపున పారుతున్న గోదావరి నదిని వినియోగించుకోవడం వల్ల మన ప్రాంతానికి కరువు శాశ్వతంగా దూరమవుతుందని అన్నారు. గతంలో దుమ్ముగూడెం మొదలు పెట్టినా, వైయస్సార్ హయాంలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రతిపాదన తెచ్చిన, శ్రీరాముని దయతో నేడు సీతారామ ప్రాజెక్టు నిర్మాణం జరుపుకుంటున్న గోదావరి నీటి కోసమేనని, ఈ ప్రాజెక్టులో పాలుపంచుకునే అవకాశం లభించిందని అన్నారు. గిరిజన ప్రాంతాలకు పూర్తిస్థాయిలో రోడ్డు సౌకర్యం కల్పించామని అన్నారు. రైతులు లాభసాటి పంట పండించుకునే దిశగా అవసరమైన సాగు నీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు తమ సమస్యల్ని స్థానిక అధికారుల దృష్టికి తీసుకుని రావాలని, పేపర్ లోలో వచ్చే వార్తలను ఎప్పటికప్పుడు స్పందించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు.
గోదావరి జలాలు వస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు భారీగా సబ్సిడీ వస్తుందని అన్నారు. అశ్వారావుపేట దగ్గర ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని, రైతులు రాజులాగా బ్రతుకువచ్చని అన్నారు. గతంలో ప్రజలు రైస్ తక్కువ తినేవారు కాబట్టి ఆరోగ్యంతో జీవించారని అన్నారు. రైతులు చిన్న అడుగు ముందు వేస్తే చాలా లాభాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇర్రిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాస చారి, ఎస్డీసి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
శ్రీరామనవమి, పట్టాభిషేకం వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో రామాలయ పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్వహిస్తున్న పనులను వేగంగా పూర్తి చేసి నవమి వేడుకలకు ఎటువంటి ఆటంకం కరగకుండా చర్యలు చేపట్టాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి డిమాండ్ చేశారు.
గురువారం 1 వ వార్డు రామాలయం ఏరియాలో జరిగిన సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ భద్రాచలం ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ అయోధ్యగా పేరుగాంచినటువంటి రామాలయం నందు ఏప్రిల్ ఆరో తారీఖు నాడు శ్రీరామనవమి ఉత్సవం జరుగుతున్నందున ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రసాదం పనులను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన ఇంతవరకు ఆ పనులు నత్తనడకన నడుస్తున్నాయి ఆరోపించారు. అంతేకాకుండా రామాలయం చుట్టూ మాడవీధుల అభివృద్ధి కొరకు నిధులు100 కోట్లు నిధులు కేటాయించామని చెప్పినటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. టెంపుల్ అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇప్పటికే అన్యాయాన్ని గురైనటువంటి భద్రాచలాన్ని ఇటు కేంద్ర ప్రభుత్వం అటు రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ఉన్న ప్రభుత్వాలు కూడా పట్టించుకోకపోవడం వలన ఏమాత్రం అభివృద్ధి జరగనందున భద్రాచలం అన్ని విధాలుగా ఎనకబడిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా శ్రీరామనవమి ఉత్సవాలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు జరిగే పనులను త్వరితగతిన పూర్తి చేసే దానికి చర్యలు తీసుకోవాలని నర్సారెడ్డి డిమాండ్ చేశారు. అదే సందర్భంలో మాడవీధుల పేరుతో అభివృద్ధి చేయటానికి 65 కోట్లు మంజూరు చేశామని చెప్పినటువంటి రాష్ట్ర ప్రభుత్వం 65 రూపాయలు కూడా ఇంతవరకు విడుదల చేయకపోవడం సో చనియమని అన్నారు. ఇప్పటికైనా పాలకులు భద్రాచలం పట్ల వారికున్న వివక్షతను విడనాడాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే ఎంపి ఈ జిల్లాకు సంబంధించిన మంత్రులు ఇప్పటికైనా కలుగజేసుకొని రామాలయం అభివృద్ధికి సహకరించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు ధనకొండ రాఘవయ్య డివైఎఫ్ఐ అధ్యక్షులు ఆది ,మరియు స్థానిక సభ్యులు, వెంకన్న, సుధా ,గంగ, పోసి, భవాని ,తదితరులు పాల్గొన్నారు.

# స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ డాక్టర్ సత్య శారద గారి ద్వారా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ చేయడం జరిగినది కలెక్టర్ గారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని తెలిపినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 36368 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండగా అందులో 33,516 మందికి కంటి పరీక్షలు ( 92. 36)% నిర్వహించడం జరిగినది అని తెలిపినారు. అందులోనుండి 1024 మంది కంటి దృష్టిలోపాలతో బాధపడుతున్న విద్యార్థినీ విద్యార్థులను గుర్తించి వారికి ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, జనరల్ హాస్పిటల్ నర్సంపేట, రీజినల్ ఐ హాస్పిటల్ వరంగల్ నందు తిరిగి నేత్ర వైద్యులతో పరీక్షలు చేస్తూ ఆన్లైన్ లో స్టేట్ కి పంపించడం జరిగినది అని తెలిపినారు. స్టేట్ నుండి 333 మంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి అద్దాలు రావడం జరిగినది అట్టి అద్దాలను నవోదయ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు గౌరవ కలెక్టర్ గారిచే పంపిణీ చేయడం జరిగినది అని తెలిపినారు. కార్యక్రమము నేటి నుండి జిల్లాలో జిల్లా ఇన్వెజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ గారి పర్యవేక్షణలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరరావు,, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆప్తాలమిక్ ఆఫీసర్లు ప్రతాపగిరి ప్రసాద్, రాజేందర్, నవోదయ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో మార్చి -13:
మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ తో కలిసి పాల్గొన్నారు. మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మహిళా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది అద్భుత పని తీరు కనబరుస్తున్నారని తెలిపారు. సమాజంలో కొంత మంది అమ్మాయిల పట్ల వివక్ష చూపడం మంచిది కాదని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలను సమానంగా చూడాలని, మహిళలను పూజించడం పేరుతో ఆర్థిక, వివిధ సామాజిక అంశాలకు దూరం పెట్టడం జరుగుతున్నదని, పూజిస్తాం కాని హక్కులు ఇవ్వం అనేది మంచి ఫలితాలు అందించదని కలెక్టర్ తెలిపారు.
ఇంటిలో అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను పెంచాలని, విద్య, కెరీర్, ఆస్తి వంటి పలు అంశాలలో సమాన అవకాశాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. క్రీడలు, పోలీస్, ఆర్మి, వైద్యం వంటి వివిధ రంగాల్లో కూడా మహిళలు రాణించాలని అన్నారు. మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పెంచాలని, కూతుర్లకు ఎటువంటి నిబంధనలు పెట్టవద్దని, పూర్తి స్థాయిలో చదివించాలని, వివాహాలకు తొందర పెట్టవద్దని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.రామ్ గోపాల్ రెడ్డి, కలెక్టరెట్ పరిపాలన అధికారి అరుణ, డిసిపియూ విష్ణు వందన, డిఎంసీ డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, మహిళా ఉద్యోగులు, మహిళలు, బాల సదనం పిల్లలు, డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థినులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు: జిల్లా కలెక్టర్



ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో, మార్చి -13:
బాలల సదనంలో ఉన్న పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బాల సదనం పిల్లలతో ముచ్చటించారు. పిల్లలను క్యాంటీన్ కు తీసుకుని వెళ్లి స్వయంగా భోజనం, స్వీట్ వడ్డించి, వారితో కొంత సమయం ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, బాల సదనం పిల్లలు ఆహ్లాదకరమైన జీవనం కొనసాగేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిల్లలు ఇటీవలె వెళ్ళిన వండర్ లా అనుభవాలను కలెక్టర్ తెలుసుకున్నారు.
పిల్లలతో కలిసి భవిష్యత్తులో అటవీ పర్యాటక ప్రాంతం సందర్శిద్దామని, గుడారాలు ఏర్పాటు చేసుకుని రాత్రంతా సరదాగా అక్కడే ఉండే విధంగా కార్యక్రమం ప్లాన్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాలల సదనంలో కంప్యూటర్లు ఏర్పాటు చేసుకొని పిల్లలకు ప్రాథమికంగా కోడింగ్ లాంగ్వేజ్, బ్రౌజింగ్, కెరియర్ గైడెన్స్ కు ఉపయోగపడే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ టూర్ లో భాగంగా టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ ను సందర్శించి పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరోద్దీన్, డిసిపియూ విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటలు కాపాడేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి



ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో, మార్చి -13:
చివరి అయకట్టు వరకు సాగునీరు అందే విధంగా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు కలిసికట్టుగా రైతుల పంటలను కాపాడేందుకు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా పాలేరు రిజర్వాయర్ ను అధికారులతో కలిసి సందర్శించి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం, వాటర్ ఇన్ ఫ్లో లెవల్స్, సాగర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు వదులుతున్న జలాల అవుట్ ఫ్లోను పరిశీలించారు. జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నీటి కోసం సమస్యలు ఉంటే, పైప్ లైన్ ప్రాంతాలలో షెటర్లు ఓపెన్ చేయడం వంటి పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆనతరం కలెక్టర్ తల్లంపాడు గ్రామంలో రైతులతో కలిసి పోలాల్లో పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. సాగునీరు కష్టాలు ఏమైనా ఉన్నయా అని అడిగి తెలుసుకున్నారు. తల్లంపాడు కాల్వగట్టు నుండి యడవల్లి గ్రామంలోని పోలాలను ప్రత్యేక్షంగా చూసేందుకు రైతు బైక్ పై ప్రయాణించి మిర్చి, మొక్కజొన్న, టమాటా పంటలను పరిశీలించారు.
పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులతో పాటు అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.
పంటల సంరక్షణకు సాగర్ జలాలు పాలేరు రిజర్వాయర్ నుండి సరఫరా జరుగుతుందని రైతులు ఎవరూ అందోళలన చెందవద్దని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ అదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి సరిత, అధికారులు, తదితరులు ఉన్నారు.

# నగర ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మేయర్

### సహజ సిద్ధ రంగులతో పండుగ జరుపుకోవాలన్న మేయర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
హెూలీ పర్వదినం సందర్భం గా నగర మేయర్ గుండు సుధారాణి నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రేమ ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఈ హెూలీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని, సహజ సిద్ధమైన రంగులతో సంప్రదాయ పద్ధతులతో ఈ రంగుల పండుగను ఆనందంతో సంతోషంగా జరుపుకోవాలని మేయర్ ఆకాంక్షించారు.

# 28వ డివిజన్లో కామదహన కార్యక్రమం

### పాల్గొన్న కార్పొరేటర్ గందే కల్పన నవీన్



హెూలీ పండుగ సందర్భంగా గురువారం28,వ డివిజన్లో కార్పొరేటర్ గందే కల్పన నవీన్ ఆధ్వర్యంలో కామ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో డివిజన్ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గందె కల్పన నవీన్ మాట్లాడుతూ ప్రేమ ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతికగా నిలిచే ఈ హెూలీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని సహజ సిద్ధమైన రంగులు సాంప్రదాయ పద్ధతులతో ఈ రంగుల పండుగను ఆనందంతో సంతోషంగా జరుపుకోవాలని కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అన్నారు.

# అంబులెన్స్ అందించిన ఆర్.ఐ.ఎన్.ఎల్.కు ప్రత్యేక అభినందనలు

### అంబులెన్స్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో మార్చి -13:
మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు సత్వరం అందించేందుకు అంబులెన్స్ అందించిన ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ ప్రాంగణంలో ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థ అందించిన అంబులెన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కామేపల్లి / కారేపల్లి మండలంలోని గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను సత్వరం అందించేందుకు ఉపయోగపడే విధంగా ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థ కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ క్రింద అంబులెన్స్ అందించడం చాలా సంతోషకరమని అన్నారు. ఆర్.ఐ.ఎన్.ఎల్. మాధారం డోలమైట్ మైన్ డీజీఎం, ఇంచార్జ్ మైన్స్ బి.యు.వి.ఎన్. రాజు మాట్లాడుతూ, ఆర్ఐఎన్ఎల్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్), కార్పొరేట్ ఎన్విబిలిటీ ద్వారా సమాజంలోని పేదలకు, వెనుకబడిన వారికి సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కళావతి బాయి, ఆర్. ఐ. ఎన్.ఎల్. - హెచ్.ఆర్.సీనియర్ మేనేజర్ పి. చిట్టి రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోమార్చి 13:
రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా బి ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని డిమాండ్ చేస్తూ మార్చి 26న ఢిల్లీలో వందలాది కళాకారులతో జరగనున్న " ధూం దాం " కార్యక్రమానికి పెద్ద ఎత్తున కవులు కళాకారులు ప్రజలు తరలి రావాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ పిలుపు నిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరుశురాం మాట్లాడుతూ న్యాయమైన డిమాడ్ లక్ష్యాసదానకు సంపూర్ణ మద్దతూగా ఎంపీలు,రాజ్యసభ సభ్యులు రాజకీయ పార్టీల అధ్యక్షులు ప్రజలు ప్రజాస్వామిక వాదులు రాబోతున్నారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవ ప్రజాసంఘాల రాష్ట్ర కో ఆర్డినేటర్ పాలకుర్తి కృష్ణ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రునాయక్, కంబంపాటి రాజారత్నం నరపోగు కృష్ణ పాల్గొన్నారు.